

నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం | విజయనగరం శ్రీకాకుళం

సోమవారం 29-4-2024 పేజీలు6




# తూర్పులో ఫ్యాన్‌కు ఎదురుగాలి..!

## అభ్యర్థి తీరుతో అసంతృప్తిలో క్యాడర్

### తాయిలాల పంపిణీతో చిర్రెత్తుతున్న నేతాశ్రీలు

(సూర్య ప్రతినిధి- విశాఖపట్నం)

విశాఖ తూర్పు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీకి పెద్ద కంచుకోటే. ఇప్పటికే హ్యాట్రిక్ విజయాన్ని సాధించి నాలుగోసారి విజయం అందుకోవడానిని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు ఉవ్విళ్ళూరుతున్నారు. అప్రహిత విజయాలతో దూసుకుపోతున్న వెలగపూడి కోటను బద్దలు కొట్టాలంటే ప్రత్యర్థి వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. ఎత్తులకు పై ఎత్తులు వేయాలి. రాజకీయ చతురత ప్రదర్శిస్తూ నియోజకవర్గంలో ఆ పార్టీ ఎక్కడ వెనకబడి ఉందో గుర్తించి అక్కడ పాగా వేస్తూ వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రత్యర్థిని చిత్తు చేసే పన్నాగాలు రచించాలి. ఇదీ నిజమైన రాజకీయ వేత్తలు చేయాల్సిన పనులు. అయితే అందుకు పూర్తి భిన్నంగా ఉంది వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ తీరు. కనిపించిన ప్రతి ఓటరుకు తాయితాలు అందిస్తే విజయం తనను వరిస్తుందన్న ధీమాతో ఆయన ఉన్నారు. కానీ అదిప్పుడు భూమ్‌రాంగ్ కానుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పులో ఆ పార్టీకి చెందిన క్యాడర్ ఎంవీవీ చర్యలతో విసుగెత్తిపోతున్నారన్న వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఒంటెద్దు పోకడల చర్యలతో క్షేత్ర స్థాయి క్యాడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతోంది. వార్డు స్థాయి నేతల్ని కాదని ఎంవీవీ తన సొంత వ్యక్తుల్ని రంగంలోకి దించి వారి ద్వారా ఓటర్లకు తాయిళాల పంపిణీ చేపట్టడంపై స్థానికులు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల వార్డులో తమ పరపతి ఏంటంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రతి ఇంట్లో మహిళలకు చీరల పంపిణీ చేపట్టిన ఎంవీవీ గ్యాస్ కుక్కర్లు, టీషర్టులు పంపిణీ చేస్తూ ఓటర్లను ఎంవీవీ ప్రలోభాలకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా ప్రతి వార్డుతో పాటు అక్కడి ప్రధాన కూడళ్ళ వద్ద విందు భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు అక్కడే ఓటర్లకు రూ.1000నుంచి రూ.3వేల వరకు నగదు పంపిణీ చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ముఖ్యంగా టీడీపీకి మంచి పట్టున్న ఎంవీపీ కాలనీ పరిధిలోని జాలరిపేట, పెద్ద జాలరి పేట, ఆరిలోవ కాలనీల్లో ఎంవీవీ మిగతా 2లో

# ఎలమంచిలిలో 'ఫ్యాన్' స్పీడ్..!

## హ్యాట్రిక్ దిశగా ఎమ్మెల్యే కన్నబాబు! -ఫలించని సుందరపు జిమ్మిక్కులు?





అనకాపల్లి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : ఎలమంచిలి నియోజకవర్గం లో ఆశక్తికంమైన పోరు జరుగుతోంది. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కన్నబాబు ఇపుడు హ్యాట్రిక్ దిశగా సాగిపోతున్నారు. నియోజకవర్గంలో మళ్లీ జెండా పాతాలన్న కసితో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పనిచేసుకుపోతున్నారు. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాలతో పోల్చుకుంటే ఈ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు శత శాతం జరిగాయి. నియోజకవర్గంలో ఏ మారుమూల గ్రామం మిగతా 2లో

# నీచ రాజకీయాలకు తెరలేపిన 'ఘన'డు..!

## బ్లాక్ మెయిల్ రాజకీయాలకు దిగిన గణబాబు..!

### ఆర్ పీ, వ్యాపారస్తులు, వ్యాపార సంస్థలకు బెదిరింపులు

### గెలుపుకోసం అడ్డదారులు తొక్కుతున్న కూటమి అభ్యర్థి

### ఛీ కొడుతున్న పశ్చిమ వాసులు



విశాఖపట్నం, ఏప్రిల్ 28: పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గణబాబు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నాని నియోజకవర్గంలో కొన్ని వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఆర్పీ లు గతంలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫోటోలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన మొబైల్ యాప్ లో అప్లోడ్ చేసి సస్పెన్షన్ చేయిస్తానని బెదిరిస్తున్నారని, ఇప్పటికే కొంతమందిపై తప్పుడు ఫిర్యాదు చేసారని ప్రజల్లో చర్చ సాగుతోంది. ఈ ఎన్నికల్లో తనకు సహకరిస్తే, ఓకే, లేకపోతే ఎన్నికల సంఘం మొబైల్ యాప్ లో పెట్టి, ఉద్యోగం తొలగిస్తానని బెదిరిస్తుండడంతో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితుల్లో ఉన్నట్టు తెలుస్తోంది. తనకు సహకరించక పోతే భవిష్యత్ లో సమస్యలు తప్పవని, నియోజకవర్గంలోని వ్యాపారస్తులు, వ్యాపార సంస్థల యాజమాన్యాలకూ, బెదిరిస్తున్నారని కొంతమంది వ్యాపారస్తులు గగ్గోలు పెడుతున్నారు. ఆర్పీ లకైతే తనకు సహకరించని వారందరూ, ఎన్నికల నియమవళి తప్పుతున్నారని, ప్రభుత్వ కార్యక్రమాల్లో గతంలో పాల్గొన్న ఫోటోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. డ్వాక్రా గ్రూప్ లకు చెందిన ఆర్ పీ లు ఉన్నతాధికారులు చెప్పినట్టు తమ విధులను నిర్వర్తిస్తున్నారు. మహిళలు ఓట్లు పొందే మిగతా 2లో

## కూటమి అభ్యర్థి పంచకర్ల గెలుపుకు

# విస్తృత ప్రచారం



పరవాడ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ :పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు విజయం కోసం కూటమి పార్టీలైన జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పరవాడ మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పెందుర్తి ఎమ్మెల్యేగా పంచకర్ల రమేష్ బాబును అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్ ను మిగతా 2లో

# కరోనా కష్టంలో కానరాని అజ్ఞాతవాసి

## -ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు మొండిచెయ్యి

## -కొణతాల హామీలపై పెదవి విరుస్తున్న ప్రజలు





అనకాపల్లి, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర స్థాయిలో ప్రజా నాయకుడని జబ్బలు చరుచుకుంటున్న కొణతాల కష్టకాలంలో మాత్రం ప్రజలకు కనిపించడని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. సుమారు 30 ఏళ్ల రాజకీయ చరిత్ర గలిగిన రాజకీయ దురంధరుడు కొణతాల రామకృష్ణ. రెండు సార్లు అనకాపల్లి ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ఇక్కడి ప్రజలకి కరోనా కష్టం వచ్చి ప్రజలు విల విల్లాడినపుడు ఏమైపో యారనే చర్చ ప్రజల్లో నలుగుతుంది. కరోనా కాలంలో ఎక్కడా కనిపించిన దాఖలాలు లేవు. వాస్తవంగా అయితే తనను గెలిపించిన ప్రజలకి కష్టం వచ్చిన ప్పుడు ఏ నాయకుడైనా పరిగెత్తుకుని వచ్చి ప్రజలకి చేతనైనంత సేవ చేసి ధైర్యంగా నిలబడతాడు. కానీ ఈయన రూటే సెపరేటు. మొదటి దశలో అనగా 2020-21వ సంవత్సరంలో వచ్చినస కరోనా మహమ్మారి అనకాపల్లి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు మిగతా 2లో

## దశలవారీ శిక్షణ ఇచ్చాం... పటిష్ట చర్యలు చేపట్టాం

### రాష్ట్ర పోలీస్ పరిశీలకులకు పవర్ పాయింట్ ద్వారా వివరించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున



విశాఖపట్నం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల నిర్వహణలో.. ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా పటిష్ట చర్యలు చేపట్టామని, అధికారులకు, సిబ్బందికి దశల వారీగా అనుభవజ్ఞులతో శిక్షణ అందజేశామని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. రాష్ట్ర పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా ఆదివారం జిల్లాలో పర్యటించి స్థానిక మిగతా 2లో

# విశాఖ చేరుకున్న అంతర్జాతీయ క్రూయిజ్ నౌక



విశాఖపట్నం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్ :విశాఖ అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ కు మొట్టమొదటి అంతర్జాతీయ క్రూయిజ్ నౌక ఆదివారం చేరుకుంది. లక్సరీ విభాగానికి చెందిన "ది వరల్డ్" అంతర్జాతీయ క్రూయిజ్ నౌక విశాఖ అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ లో బెర్తింగ్ అయ్యింది. తూర్పు తీరంలో అంతర్జాతీయ క్రూయిజ్ నౌకలకు విశాఖపట్నం క్రూయిజ్ టెర్మినల్ గమ్యస్థానంగా మార్చుతామనే తమ విధానానికి ఇది నిదర్శనమని పోర్టు అధికారులు వెల్లడించారు. విశాఖపట్నం అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మనల్ ను 96 కోట్ల రూపాయలతో ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన క్రూయిజ్ షిప్పుల రాకపోకలకు అనువుగా నిర్మించారు. ఈ టెర్మినల్ లో పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, వారికి సౌకర్యవంతమైన అనుభూతి కల్పించే ఏర్పాట్లు చేశారు. విశాఖ స్థానిక పర్యాటక అభివృద్ధికి సహరించే విధంగా పలు అంశాలను ఇందులో ఏర్పాటు చేశారు. లక్సరీ మరియు అధ్భుతమైన అతిధ్యానికి మారుపేరైన "ది వరల్డ్" నౌక 28వ తేదీన విశాఖపట్నం అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ కు చేరుకుంది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన పలువురు పర్యాటకులు ఈ షిప్ లో ఉన్నారు. వీరంతా విశాఖ చుట్టూ పక్కల ఉన్న ప్రసిద్ది చెందిన పర్యాటక ప్రదేశాలు, ప్రకృతి రమణీయతను చూసేందుకు ఉత్సాహం చూపించారు. ఈ సందర్భంగా ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన పర్యాటకులను విశాఖపట్నం అంతర్జాతీ క్రూయిజ్ టెర్మినల్ కు సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు వెల్లడించారు. ఈ నౌక రాక విశాఖపట్నం పర్యాటక ప్రదేశం యొక్క ప్రాధాన్యతను తెలియజేయడమే కాకుండా అంతర్జాతీయ స్థాయి మిగతా 2లో

# దొంగ బాబును ఎవ్వరూ నమ్మరు

- చంద్రబాబు టిక్కెట్లు అమ్మారు లోకేశ్ టిక్ కొట్టారు
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు
- అరసవల్లిలో ధర్మాన బ్రహ్మరథం పట్టిన గ్రామస్థులు
- భారీ సంఖ్యలో చేరికలు.. ధర్మాన నాయకత్వానికి జేజేలు



శ్రీకాకుళం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్: మంత్రి ధర్మాన ప్రసాదరావుకు అరసవల్లి గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజాయితీని నిబద్ధతనూ పట్టించుకోక కేవలం డబ్బుకే అమ్ముడుపోయిన చంద్రబాబు, లోకేశ్ తీరును మంత్రి ధర్మాన తన ప్రసంగంలో ఎండగట్టారు. వారి ద్వంద్వ నీతి కారణంగా డబ్బులు ఇచ్చినోళ్లకే టీడీపీ టికెట్లు దక్కాయని, మిగిలిన వారికి కన్నీరే మిగిలిందని, డబ్బుతో గుర్తింపు కొనుగోలు చేయడం సాధ్యం కాదని మంత్రి ధర్మాన వ్యాఖ్యానించారు. డబ్బులు కి ఆశపడిన వాళ్ళు మాత్రమే అతను వెనుక తిరుగుతున్నరు. చంద్రబాబుకు డబ్బు ఇచ్చాడు మాకు ఇవ్వడా..అని వారంతా భావిస్తున్నారు..అని అన్నారాయన. డబ్బుతో నెగ్గి చట్ట సభలకు రావాలని కొందరు భావిస్తున్నారు అని వారంతా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేవారేనని ధర్మాన అన్నారుఅరసవల్లిలో మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "అరసవల్లి గర్జించింది. ఆవేదనతో ఉంది. నిజాయితీని అవమానించినటువంటి చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని కంకణం కట్టుకుంది. రాజకీయ రంగంలో ఏ పార్టీ ఎవరైనా కొన్ని విలువలకు గౌరవించాల్సి ఉంటుంది. ఇవాళ విపక్ష నేత మిగతా 2లో

# నిజమే గెలిచింది ..!

## -అడ్డంకులు..అవరోధాలు అధిగమించి

## -కడిగిన ముత్యం లా గీతమ్మ-కొత్తకొత్తగా 'కొత్తపల్లి' గిరిజనం ఆశీస్సులతో ముందుకు



అరకు,ఏప్రిల్ 28 మేజర్‌న్యూస్:ఎంపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత నామినేషన్‌కు ఆమోదం లభించడంతో ఆమె వర్గంలో హర్షాతిరేకాలు కనిపిస్తున్నాయి. ఆమెను అడ్డుకునేందుకు ఎన్నో అవరోధాలు సృష్టించినా ఏ మాత్రం నిరాశ పడకుండా ధైర్యంగా అన్ని ఎదుర్కొన్నారు. ఇదిలా ఉంటే గతంలోనూ ఆమె ఓ సారి ఎంపీగా పని చేయడంతో ఈ సారి గీతకు విజయతీరాలు సులువేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సాక్ష్యాత్తూ ప్రధాని మోడీ ఆశీస్సులూ ఉండడంతో పాటు గతంలో ఆమె గిరిజనులకు చేసిన సంక్షమ కార్యక్రమాల్ని కూడా అందరూ గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆమె పార్లమెంట్ పరిధిలోని పలు అసెంబ్లీ సెగ్మెంట్లను కాలికి బలపం కట్టుకుని మరీ చుట్టొచ్చేశారు. అయితే కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు కొత్తపల్లి గీతపై లేనిపోని మిగతా 2లో

## కష్ట, సుఖాల్లో అండగా ఉండే

# మీ ఆడబిడ్డను ఆదరించండి



3 లో

# ప్రణాళికా బద్ధంగా రిసెప్షన్ సెంటర్లు

## సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

### శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



విజయనగరం బ్యూరో ఏప్రెల్ 28 మేజర్ న్యూస్: రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా, పక్కాగా ఉండాలని, సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. రిసెప్షన్ సెంటర్ సిబ్బందికి కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌంటర్ల ఏర్పాట్లు, విధులు, సదుపాయాలు, పార్కింగ్ తదితర అంశాలను పవర్ పాయింట్ మిగతా 2లో

# వైసీపీ మ్యానిఫెస్టో పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

## వైసీపీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



3 లో

# ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా గెలుపు మనదే!

## జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిందే-రెడ్లను బీసీల జాబితాలో చేర్చేందుకు చర్యలు వేగవంతం చేస్తాం- ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి వెల్లడి



గాజువాక, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:ఈ ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయమని ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి అన్నారు. రెడ్డి సోదరుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఇక్కడ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి 85 లక్షల కుటుంబాలు ఉంటే, అందులో కోటి పది లక్షల కుటుంబాలకు జగన్ మోహన్ మిగతా 2లో

# భీమిలి టీడీపీకి భారీ షాక్

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న 300



ఆనందపురం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్‌భీమిలి నియోజకవర్గంలో టీడీపీ పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆనందపురం మండలానికి చెందిన 300 మంది టీడీపీ, జనసేన పార్టీల సానుభూతి పరులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈమేరకు ఆదివారం ఆనందపురంలో ఏర్పాటు చేసిన బూత్ ఏజెంట్‌ల సమావేశంలో మండలానికి చెందిన పలువురు సిటింగ్ ఎమ్మెల్యే, భీమిలి వైయస్సార్‌సీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని, దీనికి ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన పలువురు వైసీపీలో చేరుతున్నారన్నారు. మండలంలోని కుశలవాడ, కణమాం, ముచ్చెర్ల శిర్లపాలెం, ముకుందపురం, పంచాయితీల వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు టిడిపి జనసేన నుంచి 300 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా అభివృద్ధి ఫలాలు అందిస్తామన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ 2019 మేనిఫెస్టో చేర్చిన ప్రతి పథకం నూటికి నూరు శాతం అమలు చేసారని, 2024 లో మేనిఫెస్టో కి ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరామని భీమిలి మిగతా 2లో

# ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి



పలాస/ మందస,ఏప్రిల్ 28,మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలోలటిడిపి జనసేన బిజేపి మిగతా 2లో

# భీమిలి టీడీపీలోకి భారీగా వలసలు



6 లో

## గురుద్వారా సాధ్‌ను

# సందర్శించిన కెకె రాజు



6 లో

## టీడీపీ, జనసేన నుండి వైసీపీ లో చేరికలు

### పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఆడారి...



మల్రిపాలెం,ఏప్రిల్ 28 మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన పార్టీ నుంచి వైసీపీ లో భారీ చేరికలు జరిగాయి. 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ ఆధ్వర్యంలో నక్కవానిపాలెం పార్టీ కార్యాలయంలో వీరందరికి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి, ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీ లో ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎన్నికల పరిశీలకులు పెడాడ రమణి కుమారి, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, విశాఖ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు ఆళ్ల శివ గణేష్, తదితరులుపాల్గొన్నారు.

### లక్ష్మీపురం గ్రామపంచాయతి పరిధిలో

## టీడీపీ ప్రచారం



భీమునిపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : భీమిలి మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధి విజయ రాంపురం, యాతపేట కల్లాలు లో ఇంటిఇంటి కి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలు కు సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ, మన భీమిలి శాసనసభ్యులు అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకి, విశాఖ ఎంపి అభ్యర్థి మతుకుమిల్లి శ్రీభరత్ కి సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రచారం చేయడమైనది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోని వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరుభుక్త వెంకట ఆదినారాయణ, కనకల సూరిబాబు, గాడు తాతినాయుడు, కనకల వెంకటరమణ, మొకర పైడినాయుడు, బమ్మిడి చిన్న సన్యాసి, బమ్మిడు బంగారునాయుడు, బమ్మిడి సూరిబాబు, బోని నారాయణస్వామి, మొకర నర్సింగ్ రావు, గాడు రమణ, గాడు రామసూరి, కరుభుక్త సురేష్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత ఐదు మంది అరెస్ట్



జి.మాడుగుల, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్: మండలంలో భారీగా గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. పాలామామిడి పంచాయతీ పెద్దపాడు గ్రామంలో 450 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని ఐదు మంది ను అరెస్ట్ చేశారు.వీరిలో పాంగి పెద్దబ్బాయి ,పాంగి శివయ్య , పాంగి సుబ్బారావ్,పాంగి వెంకట్రావ్, పాంగి రాముల ను అరెస్ట్ చేసినట్టు ఎస్సై శ్రీనివాస రావు తెలిపారు. అరెస్ట్ అయినా వారిని శనివారం కోర్టుకు హాజరు పరిచినట్టు ఆయన తెలిపారు.

## ఎన్టీఆర్ స్టేడియంలో ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ప్రచారం



నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : నర్సీపట్నం సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదివారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రచారం నిర్వహించారు. వాకర్స్ క్లబ్ సభ్యులను, క్రీడాకారులను, కలిసి తనకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తున్నారని, ఇంతవరకు ఏ ప్రభుత్వమూ నిర్వహించని జగనన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి, మరుగున పడిన ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులను వెలుగులోనికి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి అద్భుతమైన ప్రతిస్పందన వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించడానికి క్రీడాకారులు తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు యాకాశివ, నాయకులు కర్రి రాంగోపాల్, మీసాల సత్యనారాయణ, ఎలమంచిలి నాని, వాకర్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### గంటా కు ఘన స్వాగతం పలికిన కుసులవాడ సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ

ఆనందపురం,ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ విధ్వంసంతో పరిపాలనకు నాంది పలికిన ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ఘనతకెక్కాడని విశాఖ జిల్లా భీమునిపట్నం నియోజకవర్గం తెదేపా ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారువిశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడలో గంటా శ్రీనివాసరావుకు స్వాగతం పలికారుకుసులవాడ . గిడిజాల గ్రామంలో మహిళలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారుకుసలవాడలో తెదేపా నాయకులు గంటా దృష్టికి తీసుకొచ్చారు. గతంలో గంటా హయాంలో ఇచ్ఛాపురంలో సీసీ రోడ్డుకు మంజూరు చేసిన 40 లక్షలు తప్ప వైకాపా హయంలో నిధులు మంజూరు కాలేదన్నారు..ఫారెస్టు లేండ్ ఉండడంతో రోడ్డు ఆపేశారన్నారు.ఇచ్ఛాపురం రహదారి వేయాలని.పథకాలన్నీ ఆపేసిన ఫర్వాలేదుగాని సిసి రహదారి వేయాల్సి ఉందని తెలిపారు .

# సంక్షేమ అభివృద్ధి పరిపాలనకే మా మద్దతు

## 2వ వార్డు సంతపేట కుమ్మర్ల సంఘం



భీమునిపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని స్పష్టం చేశారు సంతపేట కుమ్మర్ల సంఘం సభ్యులు. ఆదివారం భీమిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాసరావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మర్ల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో వైయస్ జగన్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యామని తెలిపారు. భీమిలినియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు అవంతి శ్రీనివాస్ అని, గతంలో గంటా శ్రీనివాస్ మాటలు నమ్మి మోసపోయామని ఆయన గెలిచిన తర్వాత ప్రజలను గాలికి వదిలేసి తన స్వార్థ ప్రయోజనాలు చూసుకున్నాడని... కానీ అవంతి శ్రీనివాస్ కరోనా వంటి కష్టకాలంలో ప్రజల పక్షాన నిలబడ్డారని, ఇద్దరి మధ్య తేడాను గమనించామని, అవంతి శ్రీనివాస్ కి, గంటా శ్రీనుకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు స్థానిక నాయకుడు అవంతి శ్రీనివాసరావు గారికి అని స్పష్టం చేశారు. సంతపేట పోలింగ్ బూతుల నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వబోతున్నామని తెలిపారు.ఈ విషయంపై భీమిలి వైసిపి అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు గారు స్పందిస్తూ కుమ్మర్లకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని, వారు అడిగిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని. సామాజికంగా న్యాయం చేస్తామని, పార్టీ పరంగా మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా కుమ్మర్లకు తను అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ ఇన్చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ జీరు వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చెట్ల ఎల్లయ్య రెడ్డి..జిల్లా కుమ్మర్ల సంఘం అధ్యక్షులు అరటికోట్ల వెంకటేష్, కుమ్మర్ల సంఘం మండల సెక్రెటరీ పెనుగుర్తి సన్యాసిరావు, పొట్నూరి రామచంద్రరావు, కుమ్మర్ల సంఘ జిల్లా కోశాధికారి రామకృష్ణ, ఊసెట్టి వెంకటరమణ పాల్గొన్నారు 2 వ వార్డు నాయుకులు జగన్నాథ ఎల్లాజీ, సరగడ నాగిరెడ్డి, ఉప్పాడ అప్పల రెడ్డి, చెట్ల త్రినాధ్ రెడ్డి, చెట్ల పైడ ఎల్లాజీ, చెట్ల నర్సి తదితరులు పాల్గొన్నారు.

## పరిస్థితులు అనుకూలిస్తే వైసిపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా నేనే పోటీ చేస్తా

### అనకాపల్లి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి జున్నూరి జోసఫ్ శ్రీనివాస్

నర్సీపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : పరిస్థితులు అనుకూలిస్తే అనకాపల్లి ఎంపీ స్థానం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా తానే పోటీలో ఉండే అవకాశం ఉందని, పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జున్నూరి జోసెఫ్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక కృష్ణా ప్యాలస్ లో జరిగిన విలేకరుల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యుడు, ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి తో తనకు బాగా సాన్నిహిత్యం ఉందని, తాను అనకాపల్లి ఎంపీ స్థానానికి పోటీ చేయటానికి ఆసక్తిగా ఉన్నట్టు వైసిపి అధిష్టానం దృష్టిలో పెట్టానన్నారు. అయితే ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అనకాపల్లి ఎంపీ స్థానానికి నామినేషన్ వేసినప్పటికీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించిన పత్రాలలో ముత్యాల నాయుడు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు పొందుపరచలేదని, ఒకవేళ ఆ స్థానం ఏమైనా మార్పు జరిగితే తనకు అవకాశం ఇవ్వాలని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లానన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండు సెట్లు, వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా మరొక రెండు సెట్లు నామినేషన్ పత్రాలు జిల్లా రిటర్నింగ్ అధికారికి సమర్పించానన్నారు. సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలవరకు సీటు విషయం తేల్చడానికి అవకాశం ఉందని, వైఎస్ఆర్సిపి నుంచి ముత్యాల నాయుడుకు సీటు రద్దు అయితే తనకు వచ్చే అవకాశం ఉన్నట్టు ఆశాభావం



వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు పేదరిక నిర్మూలనకు, జిల్లా అభివృద్ధికి వంద శాతం కృషి చేస్తానన్నారు. తాను ఈ ప్రాంతం వాడినేనని, కరోనా సమయంలో ఇక్కడ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తాను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చానని తన తండ్రి జానకిరామయ్య ( గొడౌన్ డాక్టర్ )ఐదు రూపాయలకే ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించిన డాక్టర్ గా నర్సీపట్నం వాసులకు సుపరిచితులన్నారు. ప్రజాస్వామ్యంలో అందరికీ అడిగే హక్కు ఉందని రాజకీయాల్లోకి రావాలని తన కోరిక అన్నారు. తనకు ఐదు భాషలు వచ్చునని తనని గెలిపిస్తే పార్లమెంటులో జిల్లా సమస్యలు ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అవకాశం ఇస్తే పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులను కలిసి వారి విజయానికి కూడా తనవంతు సహకారం అందిస్తానన్నారు.

## నర్సీపట్నంలో ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే గణేష్

### అభివృద్ధి చేయని చేతగాని అయ్యన్న అంటూ ఘాటు విమర్శలు

### 30, వేలు మెజార్టీతో గెలుస్తానంటున్న ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 28 మేజర్‌న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. 15వ వార్డులో మాకిరెడ్డి బుల్లిదొర ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటికి వైసీపీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ప్రజలు 15వ వార్డు ప్రజలు కౌన్సిలర్ బుల్లిదొర పూలమాలలు హారతులతో స్వాగతంతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అయ్యన్నపాత్రుడు వారి కుమారుడు విజయ్ అనవసరమైన విమర్శలు చేస్తున్నారని దానికి దీటుగా ఎమ్మెల్యే గణేష్ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి పదవులు అనుభవించిన అయ్యన్నపాత్రుడు గోల్కొడ మండలంలో ఉన్న మూడున్నర కిలోమీటర్ల ఆరిలోవ రోడ్డు విస్తరణకు అటవీ శాఖ నుంచి అనుమతులు కూడా తీసుకురాని చేతకాని మంత్రిగా మిగిలిపోయాడని ఆయన అన్నారు. పది రోజుల్లో రోడ్డు పూర్తి చేసి చూపిస్తామని ఇప్పటికే చాలా వరకు రోడ్డు పూర్తయిందని ఆయన అన్నారు. నీకు చేతకానిది నేను అభివృద్ధి చేసి చూపించానని అన్నారు. ఎంపీ పదవి ను 20 కోట్లకు అమ్ముకున్నారని అవసరమైతే ఎమ్మెల్యే సీటును కూడా అమ్మేసుకుంటారని ఎమ్మెల్యే గణేష్ విమర్శించారు. గెలిచే సత్తా లేక పి గణేష్ అనే దమ్మి కాండిడేట్ తో నామినేషన్ వేసి జిమ్మిక్కులు చేస్తున్నారని ప్రజలకు తెలుసని ఫ్యాన్ గుర్తుని వెతికి మరి ఓటు వేస్తారని అన్నారు. అయ్యన్నపాత్రుడుకు ఓటు వేస్తే వాళ్ళ కుమారుడు విజయ్ విధ్వంశాలు సృష్టిస్తాడని దౌర్జన్యాలు చేస్తాడని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. ఎటువంటి అభివృద్ధి చేయనప్పుడే ప్రజలు 25 వేలుమెజార్టీ ఇచ్చారని నర్సీపట్నం ఎంతో అభివృద్ధి చేశానని కనుక ప్రజలు ప్రజలు తెలుసుకొని నన్ను గెలిపించాలని కోరారు. ప్రజలందరూ ఆశీస్సులతో 30 వేలు మెజార్టీతో గెలుస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు చింతకాయల సన్యాసి పాత్రులు మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ తమరాన అప్పలనాయుడు , పట్టణ వైసీపీ మహిళా అధ్యక్షురాలు గణమ్మ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, జగనన్న సచివాలయాల కోఆర్డినేటర్ తమరాన శ్రీను, పట్టణ వైసీపీ అధ్యక్షుడు యాకా శివ, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, కార్పొరేషన్ డైరెక్టర్ చోటి, కో ఆప్షన్ సభ్యుడు లగుడు స్వామి, మీసాల సత్తిబాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్ట, సుఖాల్లో అండగా ఉండే మీ ఆడబిడ్డను ఆదరించండి



### వైసీపీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న తండ్రి, కూతుళ్లు - బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

-దేవరాపల్లి /కె కోటపాడు, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ :గ్రామ గ్రామానికి వైసీపీ ప్రభుత్వం ఏర్పడినా తర్వాత చేసిన సంక్షేమ అభివృద్ధిని వివరిస్తూ, రానున్న రోజుల్లో ఇదే విధంగా సంక్షేమ అభివృద్ధి కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి పార్లమెంటు పరిధిలో వైసిపి విజయమే లక్ష్యంగా ఉత్సాహంగా దూకుడు పెంచిన తండ్రి కూతుర్లకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కె.కోటపాడు మండలంలో ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, మాడుగుల శాసనసభ అభ్యర్థి ఈర్లే అనురాధ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తండ్రి కూతుర్లు ఇద్దరూ సుడిగాలి పర్యటనతో లంకవానిపాలెం, పిండ్రంగి, దాలివలస, గొట్లాం శృంగవరం, మర్రివలస, పాతవలస, కింతాడ, అర్లి, గొల్లలపాలెం, చింతలపాలెం తదితర గ్రామాల్లో పర్యటించి ఓటర్లను పేరుపేరునా పిలుస్తూ వైసిపి మ్యానిఫెస్టోను, ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి ఇద్దరినీ గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. గ్రామ గ్రామాల్లో మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ వారి వెంట నడిచారు. ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంటు బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అన్ని సౌకర్యాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని, మరొకసారి ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చేందుకు ప్రజలు పార్టీకి సహకరించాలని అన్నారు. శాసనసభ్యులుగా రెండుసార్లు నన్ను గెలిపించి, మంత్రిగా అవకాశం ఇచ్చిన మాడుగుల నియోజకవర్గ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని బూడి అన్నారు. నిజాయితీతో నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు తావులేకుండా అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. పాతవలస గ్రామాన్ని దత్తత తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నన్ను నా నిజాయితీని గుర్తించి పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక చేసి, మీ కష్ట, సుఖాల్లో అండగా ఉండే మీ ఆడబిడ్డను ఆదరించి, నా కూతురిని అనురాధను మాడుగుల నియోజకవర్గానికి అభ్యర్థిగా ప్రకటించినందుకు మీ చల్లని దీవెనలతో మమ్మల్ని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలని ప్రజలను బూడి ముత్యాలనాయుడు కోరారు. ఈ ఎన్నికల ప్రచార గ్రామాలలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, దాట్ల శివాజీ రాజు ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ శ్రేణులు ప్రజలు అత్యధిక సంఖ్యలో ఆయన వెంట ఉన్నారు.

## అధిక సంఖ్యలో నూకాంబిక అమ్మవారిని దర్శించిన భక్తులు

### మూడవ ఆదివారం ప్రత్యేక పూజలు

అనకాపల్లి, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవర పాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య మహోత్సవంలో భాగంగా మూడవ ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారిని దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్ సుజాత దర్శించుకున్నారు. అనంతరం పలు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాలను ఆమె ప్రారంభించారు. దేవస్థానం ఆవరణలో వందలాది మంది భక్తులు వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తుల కు త్రాగునీరు ఏర్పాట్లను, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు



## ఇండియా బ్లాక్ బలపర్చిన సిపిఎం ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

దుంబ్రిగుడ ఏప్రిల్ 28 మేజర్ :- మండలంలోని పోతంగి పంచాయతీ కోసంగి పనసపుట్టులో ఆదివారం సిపిఎం పార్టీ నాయకులు సందర్శించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్సకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ ఈ దేశాన్ని, గిరిజన ప్రాంతాన్ని బిజెపి పార్టీ నుండి రక్షించాలంటే సిపిఎం పార్టీని, ఇండియా బ్లాక్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచి పోయిందని విమర్శించారు.నల్ల ధనం తీసుకుని వస్తానని , సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మోసం చేసారని విమర్శించారు. గసభ పంచాయతీ మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి పార్టీకి టిడిపి, వైసీపీ, జనసేన పార్టీలు ఊడిగం చేస్తోందని విమర్శించారు. గిరిజన చట్టాలు, హక్కులు కాపాడే శక్తి సిపిఎం పార్టీకే మాత్రమే సాధ్యమని చెప్పారు. ప్రజలు ఆలోచన చేసి ఈ ఎన్నికల్లో సిపిఎం ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్సకు సుత్తి, కొడవలి, నక్షత్రంలి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పి సత్యానారాయణ, సిపిఎం నాయకులు ధనరాజ్ పడాల్, సింహాద్రి, నారాయణ, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెంటమాంబ అమ్మవారి పండుగ



గాజువాక,ఏప్రిల్ 28. మేజర్ న్యూస్: ఉక్కు నిర్వాసిత నెల్లిముక్కు పంచాయతీ 14 గ్రామాల ప్రజల ఇలావేల్పు, ఊరి గ్రామ దేవత పెంటమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం నేడు ఘనంగా జరగనుంది. స్టీలుప్లాంట్ నిర్మాణానికి ముందు నుంచి ఈ ప్రాంత ప్రజలు పెంటమ్మ తల్లి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో ఆరాధించేవారు. ఆనాటి నుంచి నేటి వరకు నెల్లిముక్కు గ్రామ పంచాయతీ ప్రజల ఆధ్వర్యంలో సుందరమైన ఆలయం నిర్మాణం చేసి పెంటమ్మ అమ్మ వారితో పాటు కుంచు మంబా, దుర్గాలమ్మ తల్లి, శక్తి అమ్మవారు, మరిడి మంబా, పోలమ్మ తల్లి అమ్మవార్ల ఉప ఆలయాలు నిర్మాణం చేసి ఈ ప్రాంతంలోనే అతి పెద్ద ఆలయ ప్రాంగణం గ్రామస్తులు, భక్తులు సహకారం తో తీర్చిదిద్దారు. ఉగాది పండుగ నాడు అమ్మవారి పండగ చాటింపు వేసి పండుగ ముందు రెండు వారలు అమ్మవార్ల ఘటలు గ్రామ పుర విధుల్లో ఊరేగింపు చేసి భక్తులు కోరికలు పూజర్లు అమ్మవారికి నివేదిస్తారు. ఈ పండుగకు భక్తులు ఇక్కడ వారే కాకుండా రాష్ట్రము నలుమూలల నుండి విచ్చేసి కానుకలు సమర్పించు కుంటారు. మంగళవారం నాడు జరిగే కుంచుమాంబ పండుగ ఘనంగా జరుపడానికి ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, దొడ్డి పెద్దలు, నెల్లిముక్కు యూత్ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేసారు.

## సచివాలయాలకు వెళ్ళకుండానే పించన్లు

### పిఆర్ ఆర్ డి ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్



పాడేరు,ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:ఈ నెల పంపిణీ చేయవలసిన వివిధ రకాల ఫించన్లను సచివాలయాలకు వెళ్ళకుండానేపొందేందుకు వీలుగా చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రావత్ తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వారు మాట్లాడుతూ, పింఛనుదారులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా, సకాలంలో ఫించన్ అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లు, బ్యాంకర్లకు ఆదేశించారు. ఎలక్ట్రానిక్ బదిలీ ఉపయోగించి డిబిటి ద్వారా ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారులకు, మిగిలిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించిందని, రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి కూడా అమలులో ఉన్నందున, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా సకాలంలో ఫించన్ల పంపిణీకి వీలుగా చర్యలు తీసుకోవాలని, కమిషన్ సూచనలను దృష్టిలో ఉంచుకుని, మే మరియు జూన్, 2024 నెలలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆధార్ బ్యాంక్ ఖాతాకు మ్యాప్ చేయబడిన లబ్దిదారులకు ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ని ఉపయోగించి డిబిటి ద్వారా పెన్షన్ల చెల్లింపు చేయాలన్నారు. వికలాంగ వర్గానికి చెందిన వారు, తీవ్రమైన రోగాల వర్గం కింద పెన్షన్లు డ్రా చేస్తున్న వారు, అస్వస్థతకు గురైన వారు, మంచం పట్టి వీల్‌చైర్‌లకు పరిమితమైనవారు, బ్యాంకు ఖాతా ఆధార్‌తో మ్యాప్ చేయని పెన్షనర్లుకు వారి ఇంటి వద్దకు వెళ్లి పించన్లు పంపిణీ చేయాలని సూచించారు. పింఛను పంపిణీ మే ఒకటి నుండి ఐదవ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి వి. మురళి, సచివాలయాల జిల్లా కో–ఆర్డినేటర్ కే. సునీల్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ,జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ, తదితర ఫించనుదారులు, 1,26773 మంది, మెడికల్ ఫించన్లు పొందుతున్న వారు 1121 మంది కలిపి 1,27,894 మందికి ఫించన్లు పంపిణీ చేయవలసి ఉందని, గత నెలలో 99.18 శాతం ఫించన్లు పంపిణీ చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని, అదే స్ఫూర్తితో ఈ నెల ఫించన్లను కూడా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి వి. మురళిని, ఎంపిడిఓలను, సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు.

### చోడవరంలో సీఎం పర్యటనపై

## వై వి సుబ్బారెడ్డి సమీక్ష



చోడవరం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ - చోడవరంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు( సోమవారం) పర్యటన సందర్భంగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు శరగడం చిన్న అప్పలనాయుడు తదితరులతో ఏర్పాట్లపై చర్చించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి జన సమీకరణ, ప్రస్తుత పార్టీ పరిణామాలు, తదితర అంశాలపై చర్చించారు. సుమారు 40 వేలకు పైగా జన సమీకరణ జరిగే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దొండ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక వెంకట సత్య రావు, శరగడం సిమ్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు( డివిఆర్) బైన ఈశ్వరరావు, చందు రాంబాబు, శరగడం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

### పాకలో టిఫిన్ చేస్తూ చిన్నరాలుతో
## మాటామంతి చేసిను కలిశెట్టి



**గుర్ల, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** చీపురుపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆదివారం గుర్ల మండలం లవిడాము విపిరేగ గ్రామాల్లో ఆయన పర్యటించారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు స్థానిక వి.పి.రేగ లో పాకలో టిఫిన్ చేస్తూ చిన్నరాలుతో మాటామంతి చేస్తూ.. చిన్నారులతో సందడి చేశారు చిన్నారులకు రాబోయే రోజుల్లో భవిష్యత్తు చూపించే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడుని వారికి తెలిపారు మీ భవిష్యత్తు బాగు చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని కలిసేట్టి అప్పలనాయుడు అన్నారు.

## చార్జ్ షీటును విడుదల చేసిన బేబీ నాయనా



**బొబ్బిలి, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** అయిదేళ్ల వైఎస్సార్ సీపీ పరిపాలన లో జరిగిన వైఫల్యాలు పై ఎన్డీయే కూటమి ఛార్జ్ షీట్ ను ఆదివారం తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తందారీ పాలనలో రాష్ట్రం విధ్వంసం,రాష్ట్రంలో ప్రజల జీవితాలు అగమ్యగోచరం అన్నారు. మద్యం రేట్లు పెంచి లక్ష కోట్లు దోపిడీ చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం, పదిసార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై 75 వేల కోట్ల భారం వేసిందని విమర్శించారు. ఎస్సీం, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లింపు, మైనింగ్ మాఫియా దోపిడి ఇసుక, గ్రావెల్ రాష్ట్రంలో 1.15 లక్షల కోట్లు అని తెలిపారు. రాజధాని అమరావతి విధ్వంసం, రీటెండర్ పేరుతో పోలవరం పురోగతి అగమ్యగోచరం అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాలు జగన్ విధ్వంసం పాలనతో తిరోగమనం పాలయింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్షునాయుడు, జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీని వీడి వైసీపీలో చేరిన 50 కుటుంబాలు

- వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం చింతాడ గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు గ్రామ సర్పంచ్ బంకురు తిరుపతిరావు, కర్రీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు దేశం పార్టీ ని వీడి వైఎస్సార్ సీపీ లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్వగ్రామం పక్కి విచ్చేసి బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో టిడిపి వీడి వైఎస్ఆర్సిపి లో చేరారు. వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కర్రి సత్యనారాయణ (మాజీఉపసర్పం), కర్రీ జగన్నాథం (మాజీ వార్డ్ నెంబర్),కర్రి సీతమ్మ నాయుడు (మాజీ కోపరేటివ్ ప్రెసిడెంట), మరడానా బలరాం,లచ్చిరెడ్డి లక్ష్మణ, మరడానా పోలినాయుడు, కర్రి సత్యనారాయణ, కర్రి భాస్కర్ రావు, మైరాల సింహాచలం మరియు యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వేణుగోపాల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో కామరాజు మృతికి సంతాపం

### జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షుడు రూ.10వేలు వితరణ

**తెర్లాం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** తెర్లాం మండలం రాజయ్య పేట గ్రామానికి చెందిన వీఆర్వో కామరాజు ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా వీఆర్వోల సంఘ్ అధ్యక్షులు ఎస్. అప్పల నాయుడు నేరుగా రాజయ్య పేట గ్రామానికి వెళ్లి అక్కడ మృతిని ఇంటికి వెళ్లి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మృతిని కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే స్థానిక మండల వీఆర్వోలు సంఫ్ అధ్యక్షులు ఎస్.నర్సున్నా యుడు అధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడు తె ర్లాం మండలంలొ పనిచేస్తూ బదిలీ పై ఇటీవల బాడంగి మండలం ఆనవరం వీఆర్వో గా పని చేస్తున్నారు. అతని కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అకాల మరణంతో వీఆర్వో కామరాజు మృతికి తెర్లం బాడంగి మండలాల వీఆర్వో వీఆర్ఏ లు



సచివాలయం ఉద్యోగులు తదితరులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు సంతాపం వ్యక్తం చేసిన వారిలో బేరు శ్రీను దుమ్మే ద రాము పలువురు ఉన్నారు.

# మండలంలో ముమ్మర ప్రచారం చేస్తున్న వైసీపీ నాయుకులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** మండలం లోని పలుగ్రామాలలో వైసీపీ నాయకులూ కార్యకర్తలు కడుబండి శ్రీనివాసరావు కి ఎంపీ ఝాన్సీ లక్ష్మి కి మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ ప్రచారం ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ అద్వర్యం లో నిర్వహిస్తుండగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది ఎన్నికల ఓటింగ్ కి ఇంకా కొద్దీ రోజులు మాత్రమే మిగిలి ఉండడముతో ఎమ్మెల్యే కి తోడుగా నాయకులూ నడుం బిగించి ప్రచారం నిర్వహిస్తున్నారు అందరు ఏకమయ్యి ఏ మండలము లో వారు స్వంతంగా ప్రచారం నిర్వగిస్తుండడం తో వైసీపీ శ్రేణులు ఉత్సాహంగా వున్నాయి గెలుపు పై ధీమా వచ్చే వరకు ఈ ప్రచార పోరాటం ఇలాగె సాగుతుందని ఎంపీపీ జడ్పీటిసి లు చెబుతన్నారు శనివారం కొనమశివాని పాలెం లో ఆదివారం చందు లూరులో ఎంపీపీ ప్రచారం నిర్వహించారు ఇప్పటికే చాలా గ్రామాలలో ప్రచారం నిర్వహించి ఓటర్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ పార్టీ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు మిగిలిన గ్రామాలలో కూడా ప్రచారం పూర్తి చేస్తామన్నారు ఎండను ఉక్కను కూడా లెక్క చేయకుండా వేరు చేస్తున్నా ప్రచార కష్టాన్ని ప్రజలు గుర్తించి ఎమ్మెల్యే గా కడుబండికి ఎంపీ గా బొత్స ఝాన్సీ సీఎం గా వై ఎస్ జగన్ అవకాశం ఇవ్వాలని వైసీపీ శ్రేణులు కోరుతున్నాయి చూడాలి ప్రజలు ఏమి చేస్తారో

# ప్రజల్లో వైసీపీ పట్ల తిరుగుబాటు మొదలయ్యింది

### చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు

**గుర్ల, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** ఆదివారం మండలంలో లావిడము, పెద బంటుపల్లి రౌతు పేట తదితర గ్రామాలలో తెలుగుదేశంపార్టీ ఎన్నికల సభ నిర్వహించారు . ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై స్వాగతం పలికారు దారి పొడవున జనాలు నీరాజనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన పై తెలుగుదేశం పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు మరో వారం రోజుల్లో జరగనున్న శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రైతులకు సాగునీరు రోడ్లు తాగునీరు అందించే బాధ్యత పూర్తిస్థాయిలో తీసుకుంటాను అన్నారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలిసేట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబానికి చెందిన తనకు టికెట్టు అందించి పార్లమెంటుకు పంపించే బాధ్యత ప్రజలపై ఉంచారని ఆయన అన్నారు ప్రజలందరూ ఆలోచన చేసి ఢిల్లీకి పంపించే బాధ్యత తీసుకోవాలని అన్నారు ఎంపీ



పూర్తిగా పూర్తిగా అన్ని నియోజకవర్గాలకు అందించి మంచి గ్రామాలుగా తీర్చిదిద్ద బాధ్యత తాను తీసుకుంటాను అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు జనసేన నాయకులు శ్రీనివాసరావు రాష్ట్ర బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వి సన్యాసినాయుడు సిహెచ్ మహేశ్వర రావు సన్యాసినాయుడు అప్పలనాయుడు కిలారి సూర్యనారాయణ జి రాము నాయుడు గ్రామ సర్పంచ్ సత్యవతి పాల్గొన్నారు.

## టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీ తీర్థం పుచ్చుకున్న జామియా మసీద్ మాజీ అధ్యక్షుడు



**బొబ్బిలి, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణంలో గల జామియా మసీద్ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఆయన అనుచర వర్గంతో కలిసి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ లో ఆదివారం చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్వగ్రామం పక్కి విచ్చేసి బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో టిడిపిని వీడి వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలను వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా ఆదుకోవడంతో ఆర్థికంగా అభివృద్ధి చెందామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ముస్లిం మైనారిటీలకు మంచి జరుగుతుందని ఆయన పరిపాలన మెచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరమన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



**తెర్లాం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో ఆదివారం జరిగిన చదవడం మా కిష్టం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి పిల్లకు ఆర్యభట్టు నీతి కథలు. అగ్బరు బార్బరు వంటి వీర గాథలు పైన పలు రకాల క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో నెగ్గిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రతీ ఒక్కరూ ఆదివా రం విధిగా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని తద్వారా మానసిక ఉల్లాసం ఉత్సాహం వస్తుందని అన్నారు.అందుకు గ్రంథాలయాన్ని పాఠకులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## చందులూరులో వైసీపీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ

**లక్కవరపుకోట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** మండలం లోని చందులూరు గ్రామంలో ఆదివారం వైసీపీ పార్టీ నాయకులూ 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరుగుతూ వైయస్సార్సీపి ప్రభుత్వంకి ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జడ్పీటీసీ తూర్పాటి జేసీ ఎస్ కన్వీనర్, ఎంపీటీసీ కిశోర్ లు పాల్గొ ని సీఎం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోను వివరిస్తూ గత 14 ఏళ్ళు పాలించిన చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమం అభివృద్ధిని చూసి శాసనసభ్యులు గా కడుబండి శ్రీనివాసరావుకి పార్లమెంట్ అభ్యర్థిశ్రీమతి బొత్సఝాన్సీ లక్ష్మీ కి మద్దతు తెలుపుతూ మే 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యానుగుర్తుకే ఓటేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి శ్రీనివాసరావు కసిరెడ్డి దేవుళ్ళు, బోనీ అప్పలనాయుడు, గురుపాటి సత్యం పొన్నగంటి జగన్నాథం, బడబడ్ల రామనాయుడు, ఉప్పాడ అనిల్ గోగాడ కోటేశ్వరావు పాలిక అప్పలనాయుడు, దాసరి ఈశ్వరరావు, గనివాడ వెంకటరావు, ఆదిరెడ్డి సన్నిబాబు, గ్రామంలోఉన్న నాయకులు, యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

### 29వ వార్డులో ఎమ్మెల్యే,
## ఎంపి సుడిగాలి పర్యటన
### సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి



**బొబ్బిలి, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కుల మత రాజకీయాలకు అతీతంగా అమలు చేసిన సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు,ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ప్రజలను కోరారు.ఆదివారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 29వ వార్డులో సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో పేదరికాన్నే కొలమానంగా తీసుకుని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలు పేదరిక నిర్మూలన,పెత్తందారీ వ్యవస్థల మధ్యన జరుగుతున్నాయని, ఎవరి పాలన మేలు చేస్తుందో ప్రజలు గుర్తించాలని అందుకు అనుగుణంగా ఓట్లు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు, కుమారుడు శ్రీకాంత్, జెసిఎస్ కన్వీనర్ విశ్వేశ్వర రావు,కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

---

## పార్వతీపురం

## పోలింగు సిబ్బంది రెండవ విడత రేండమైజేషన్



**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలు నిర్వహణకు సంబందించి పోలింగు సిబ్బందికి ఎన్నికలు విధులు కేటాయింపునకు రెండవ విడత రేండమైజేషన్ ప్రక్రియ ఆదివారం పూర్తి చేసారు. ఈ ప్రక్రియను పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద పర్యవేక్షణలో కలెక్టరు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు పాల్గొన్నారు.

## పోలింగు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్




**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలలో పోలింగు విధులకు హాజరగు సిబ్బంది పోస్టలు బ్యాలెట్ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగు అదికారులు, సహాయ పోలింగు అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు మే 5వ తేదీన, పోలీసు సిబ్బంది మే 6వ తేదీన, అత్యవసర సేవల మరియు ఇతర శాఖల సిబ్బంది మే 7వ తేదీన పోస్టలు బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనివార్య కారణాల వలన నిర్దేశించిన రోజులలో ఓటుహక్కును వినియోగించుకొనుటకు అవకాశం లేని సిబ్బంది మూడు రోజులలో ఏదో ఒకరోజు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# కురుపాం ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ

### జగదీశ్వరి గెలుపు కోసం వీరేష్ దేవ్ చిత్తశుద్ధి

**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గం కూటమి పార్టీలు ప్రచార కార్యక్రమాల్లో దూసుకుపోతున్నాయి. తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోయక జగదీశ్వరి, అరకు పార్లమెంట్ నుండి ఎంపీ అభ్యర్థిగా బిజెపి నుండి పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతల గెలుపు కోసం పార్టీ క్యాడర్ అలుపెరగని విధంగా శ్రమిస్తున్నాయి. ఊహించని విధంగా కురుపాం కోట నుండి యువనేత వైరిచర్ల వీరేష్ దేవ్ అంతా తానై నడుంబిగించి పార్టీని ముందుకు నడిపించడంతోపాటు నియోజకవర్గ పరిధిలోని తలపండిన నేతల సహాయ సహకారాలను తీసుకుంటూ పార్టీ పెద్దలు ఆశీస్సులతో హుషారుగా ముందుకెళుతుండడంతో ప్రచార కార్యక్రమాలు జోరు అందుకున్నాయి. మొదటి నుండి అభ్యర్థుల ప్రచార విషయంలో నియోజకవర్గంలో నాలుగు అడుగులు ముందుకు వేసి గతంలో లేని మాదిరిగా ఉషార్ ఎక్కిస్తూ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నడంతో సాక్షాత్తు నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు సైతం అంచనా వేయలేని విధంగా పార్టీ దూసుకుపోతుంది. అందులో భాగంగా ఆదివారం ఉదయం కురుపాం మండలం మొండెంకల్ పంచాయతీ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేపట్టి ఇంటింటా సైకిల్ గుర్తుకు మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రచారంలో అభ్యర్థితోపాటు నాయకులు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ అలాగే మినీ మేనిఫెస్టో అమల్లో భాగంగా ప్రతి గిరిజన కుటుంబాలకు సామాన్య కుటుంబాలకు వివిధ పథకాల ద్వారా ఏడాదిలో లక్ష రూపాయల మేర ఆర్థిక లబ్ధి చేకూరుతుందని, నిరుద్యోగ యువతకి నిరుద్యోగ భృతి, ప్రతి ఇంటికి ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని మరింత ముఖ్యంగా 50 ఏళ్లు నిండిన బీసీ కుటుంబాలకు 4000



రూపాయల పన్షన్ అందజస్తామని హామీ ఇస్తూ ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయారు. అడుగడుగునా ప్రజలు తేదేపా శ్రేణులకు అర్ఘద్వనాలు తెలియజేస్తూ జయ జయ నినాదాలతో మద్దతు పలికి కార్యక్రమాన్ని ఊరెత్తించారు.

**టిడిపిలో చేరిన 14 కుటుంబాలు...**

ఆదివారం వైరిచర్ల వీరేష్ దేవ్ సమక్షంలో కురుపాం నియోజకవర్గం కిచ్చాడా పంచాయతీ రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పడాల శ్రీనివాసరావు, డొల్లు కిషోర్ ఆధ్వర్యంలో 14 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ వీరేష్ దేవ్ సాదరంగా పార్టీలోకి స్వాగతం పలుకుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు చిత్తశుద్ధితో పనిచేసిన కార్యకర్తలకు అవకాశం వచ్చినప్పుడు గుర్తింపు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అలాగే రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తోయక జగదీశ్వరిని , అరకు పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి తరపున పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతలకు మద్దతు తెలిపి సైకిల్, కమలం గుర్తులపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొండయ్య, సీనియర్ నాయకులు దత్తి లక్ష్మణరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి - వైఎస్ఆర్సీపీ కి మద్దతు పలకండి



**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించడమే కాకుండా సంక్షేమ బాటలకు అడుగులు వేశారని మరో మారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా ఎమ్మెల్యేగా నన్ను ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని బలపరచాలని పార్వతీపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అలజంగి జోగారావు అభ్యర్థించారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని ఆరో వార్డులో

### ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు పిలుపు

ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డులోని ప్రజలు నాయకులు అడుగడుగునా స్వాగతం పలుకుతూ మద్దతు ఇచ్చి ముందుకు నడిపించడంతో కార్యక్రమం ఆకట్టుకుంది. ఇంటింటా ప్రచారాన్ని చేపడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి విద్యాదీవన ,వసతి దీవెన, పింఛన్లు, డ్వాక్రా రుణాలు, వైయస్సార్ చేయూత, తదితర ఎన్నో సంక్షేమ పథకాలు గడప వద్దకే లబ్ధిదారులకు అందించిన ఘనత పొందారని మరో అవకాశం ఇస్తే ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించడం తోపాటు అభివృద్ధి కార్యక్రమాల అమలు మేనిఫెస్టో ప్రకటించిన విధంగా సంక్షేమ పథకాల తీరు సక్రమంగా జరిగేలా చూస్తామని అన్నిటికన్నా మించి గత ఐదేళ్లుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజలను అంటిపెట్టుకొని సేవ చేశానని మరింత ముఖ్యంగా కరోనా కష్టాలలో కూడా నియోజకవర్గ కుటుంబాలను వేదకుండా అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ మరో మారు అవకాశమిస్తే మరింత సేవ చేసేందుకు పట్టణ అభివృద్ధికి సాయి శక్తుల ప్రయత్నం చేస్తానని పెద్ద మనసుతో అందరూ దీవించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరులో టీడీపీకి బిగ్ షాక్
### పట్నంలో వైసీపీలో పలువురు చేరిక



**సాలూరు, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** సాలూరు పట్టణంలో టిడిపికి బిగ్ షాక్ తగిలింది. టిడిపి అరకు పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ షేక్ అబ్దుల్లా వైసీపీ పార్టీలోకి చేరడంతో పాటు మరికొంత మందిని చేర్చడం జరిగింది. సాలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్న దొర మరియు అరుకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజ రాణి సమక్షంలో షేక్ అబ్దుల్లా తో పాటు పలువురిని పార్టీ కండువా వేసి వైసీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్న దొర మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం పథకాలను చూసి వైసిపి పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కావాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి రావాలి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి సాలూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పిడిక రాజన్న దొర గెలుపొందాలి అలాగే అరకు పార్లమెంటరీ సభ్యులుగా గుమ్మ తనోజరానిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

### బోనెలను ఆశీర్వదించండి..
## టీడీపీని గెలిపించండి



**పార్వతీపురం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** మీ బిడ్డగా తమ్ముడిగా అన్నగా మీలో ఒకటిగా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మద్దతు తెలపాలని పార్వతీపురం నియోజకవర్గం నుండి కూటమి తరపున తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేస్తున్న బోనెల విజయ్ చంద్ర వినూత్నంగా ప్రచారాన్ని చేపట్టారు. ఆదివారం పట్టణంలోని కొత్తవలస ప్రాంతంలో నాయకులు, కార్యకర్తలు, వెంటరాగా ఇంటిం టికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ మీ ఆశీస్సుల కోసం వచ్చానని దీవించి మద్దతు తెలపాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పాలన అందాలం టే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండాలని అన్నారు. విజన్ గల నాయకుడని ఆయనకు మద్దతు తెలిపి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని అలాగే ఇప్పటికే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నినాదాలు నిజం కావాలంటే కూటమి పార్టీని రాష్ట్రంలో గెలిపించుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

# బాబు సూపర్ సిక్స్‌కి జై కొట్టిన వరం వారసులు

**- గుజరాతిపేట.. టీడీపీ కంచెకోట**
**- టీడీపీలోకి వరం వారసులు**
**- అట్టహసంగా చేరికలు**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత ఆంధవరపు వరాహ నరసింహం (వరం) వారసులు బాబు సూపర్ సిక్స్ కి జై కొట్టారు. వరం తనయ పైడిశెట్టి జయంతి, కుమారులు ఆంధవరపు ప్రసాద్. సంతోష్ గుజరాతిపేటలోని 500 కుటుంబాలతో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారి స్వగృహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్ధి కింజరాపు రామ్మోహన్ నాయుడు. ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సమక్షంలో పార్టీలో చేరిన వారికి రామ్మోహన్ నాయుడు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మునిసిపల్ చైర్మన్ గా వరం, పైడిశెట్టి జయంతి తన తండ్రి దివంగత ఎర్రంనాయుడుతో కలసి పనిచేసారని, నగరంలో ఎన్నో సేవలు అందించారని అదే ఒరవడిని కొనసాగించే అవకాశం మళ్ళీ వచ్చిందన్నారు. చంద్రన్న పాలనను తిరిగి తెచ్చుకోవాలని, నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గత అయిదేళ్లలో ప్రజల ఆశలు ఆవిరి చేసారని, ప్రజలను నిర్లక్ష్యం చేసారని మండిపడ్డారు. టీడీపీ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం జరిగిందని చెప్పారు. గుజరాతిపేట వాసుల ఆదరణ చూస్తుంటే గొండు శంకర్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారన్న నమ్మకం కలుగుతుం దని, ఏ నమ్మకంతో వారంతా పార్టీలో చేరారో ఆ నమ్మకాన్ని వమ్ముకానివ్వకుండా గౌరవప్రదంగా ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత నాయకులుగా తాము తీసుకుంటామని హామీనిచ్చారు. ఎంతో వత్తిడి, ఎన్నో ప్రలోభాలు వున్నప్పటికి వరం వారసులు ధైర్యంగా ప్రజల తరపున, అభివృద్ధి, సంక్షేమం వైపు నిలబడి టీడీపీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక అందరికి సముచిత స్థానం కల్పిస్తామని, అదేవిధంగా పార్టీలో ముందునుంచి వున్నవారిని నిర్లక్ష్యం చేయమని, అందరిని కుటుంబ సభ్యులుగా కలుపుకుని వెళ్లడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని చెప్పారు. ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసిన గొండు శంకర్ అందరిని కలుపుకుంటూ ముందుకు వెళుతున్నారని, పేదల గుండె చప్పుడుగా నిలిచారని, రానున్న ఎన్నికలలో మీ అందరి ఆదరణతో ఘన విజయం సాధించి సామాన్యుడి పవర్ ఏంటో చూపిస్తారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తమ జోడుగుర్రాలను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పై నమ్మకంతో టీడీపీ ని బలోపేతం చేసేందుకు వరం వారసులు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు. వీరి చేరికతో నగరంలో గుజరాతిపేట టీడీపీ కంచుకోటగా మారిందన్నారు. చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కలసి కృషి చేద్దామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించి. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని హామీనిచ్చారు. అండవరపు, ఇప్పిలి కుటుంబాలు రాజకీయంగా చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. పొట్టి శ్రీరాములు మార్కెట్ కు ఆంధవరపు తవిటయ్య పేరును పెడతామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడు, తినను అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. పైడిశెట్టి జయంతి బెనర్జీ మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రజల ఆర్థిక. జీవన్ ప్రమాణాలు మెరుగు పరుస్తాయన్న నమ్మకం, చంద్రన్న పాలనతో ప్రజలకు మేలు జరుగుతుందన్న భరోసాతో తమ అనుచరుల మద్దతుతో టీడీపీలో చేరుతున్నామ్మన్నారు. గతంలో టీడీపీ హయాంలో పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. టీడీపీలోకి మళ్లీ రావడం పుట్టినింటికి వచ్చినంత ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పార్టీలో అందరిని కలుపుకుని ముందుకు వెళ్తామని చెప్పారు. తన తండ్రి వరం చేతుల మీదుగా ప్రారంభమైతే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఎలా వుందో అలానే తమ చేరిక రామ్మోహన్ నాయుడు హ్యాట్రిక్, గొండు శంకర్ అఖండ విజయానికి శుభసూచికం అన్నారు. ఏ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ. జనసేన, బీజేపీ నాయకులు, డివిజన్ ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి
### టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని,అభివృద్ధి రాష్ట్రాల సరసన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టగల సత్తా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబుకు మాత్రమే ఉందని,దోపిడీకి అన్యాయా నికి గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నితన పాలనతో అభివృద్ధి పథంలో పరుగు పెట్టించగల సమర్ధత కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలని అందుకు ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. ఎన్నికల ప్రచారంలో భాగంగా నరసన్నపేట పట్టణం,పచురికోలని,బర్మకోలని, శ్రీరామ్ నగర్, మారుతీనగర్ పరిధిలో ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించి, మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేశి గెలిపించవలసిందిగా అభ్యర్థించిన ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి రమణమూర్తి మరియు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వినర్ బగ్గు అర్చన మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు.

## సంక్షేమమే జగనన్న సంకల్పం

**- మేనిఫెస్టోతో మరోసారి రుజువు చేసిన జగన్**
**- జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్**



**నరసన్నపేట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** ప్రజల సంక్షేమమే తన సంకల్పమని జగనన్న తాజా మేనిఫె స్టోతో మరోసారి రుజువుచే శారని జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన నరసన్నపేట పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రకటించిన నమ్మశక్యమైన మేనిఫెస్టో చూసి ప్రజలందరూ ఆనందంగా ఉన్నారన్నారు. మా ప్రభుత్వం విద్యా వైద్యం వ్యవసాయం మీద చిత్తశుద్ధితో పనిచేస్తుంది అనడానికి ఈ మేనిఫెస్టో నిదర్శనమన్నారు. వైద్యంలో విస్తరించిన ఆరోగ్యశ్రీ ఇంకా విస్తరణ. ఆరోగ్య ఆసరా, విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, 17 కొత్త మెడికల్ కాలేజీలు, జగనన్న ఆరోగ్య సురక్ష. వ్యవసాయంలో రైతు భరోసా, ఆర్బీకేలు, ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్, సమయానికే ఇన్‌పుట్ సబ్సిడీ. ఇక ఉన్నత విద్య, నాడు నేడు స్కూల్లు, నాడునేడు ఆస్పత్రులు. పేదలందరికీ ఇళు ్లు, అక్కచెల్లెమ్మల పేరిట పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు. మహిళా సాధికారత.. చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, సున్నా వడ్డీ, పెన్షన్ కానుక 2 విడతల్లో రూ.3,500కు పెంపు. అభివృద్ధి, మౌలిక వసతులు, సుపరిపాలన..వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా..వైయస్సార్ చేయూత, అమ్మఒడి ఇలా ఏది తీసుకున్నా నిధులు భారీగా పెంచారు. జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల పక్షాన ఉండి ఇన్ని పథకాలు ప్రకటించారన్నారు. నీతిగా, నిజాయితీగా, నిస్వార్థంగా ప్రజలకు మేలు చేయాలనే సంకల్పం ఉన్న నేత జగన్ మళ్ళీ తప్పక సీఎం వుతున్నారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వలసలతో టీడీపీలో నూతన ఉత్సాహం



**నరసన్నపేట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం, పోలాకి మండలంలో వైకాపా పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు జోరు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పోలాకి మండలంలోసుసరాం గ్రామంలో మాజీ ఎంపిపి తమ్మినేని భూషణ్ రావు ఆధ్వర్యంలో 60 కుటుంబాలు సంతలక్ష్మీపురం పంచాయతీ నుండి సూరపు నారాయణ దాసు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు రాళ్ళపాడు పంచాయతీ నుండి చిట్టి సింహాచలం ఆధ్వర్యంలో 5 కుటుంబాలు గాతలవలస పంచాయతీ నుండి సర్పంచ్ మెండ శ్రీనివాసరావు, రామ్మోహన్, ఎంపిటిసి యాగాటి లక్ష్మణరావు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు,పిరువాడ పంచాయతీ నుండి మాజీ సర్పంచ్ దంత సింహాచలం ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఉమ్మడి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కింజరాపు రామ్మోహన్నాయుడు మరియు బగ్గు రమణ మూర్తి ఈ కార్యక్రమంలో పోలాకి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోలి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 200 కుటుంబాలు టిడిపి నుంచి వైయస్సార్ కాంగ్రెస్‌లోకి చేరిక



**రణస్థలం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ నగరపాలెం గ్రామంలో టీడీపీ పార్టీ నుండి 200కుటుంబాలు కరిమజ్జి భాస్కరరావు,పిన్నింటి లక్ష్మునాయుడు,మజ్జి రమేష్,కరిమజ్జి మహేష్,కెల్ల ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సమక్షంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో కెల్ల రామునాయుడు,కెల్ల భాష,కెల్ల. మాలచ్చి,కెల్ల గోవింద, పంపురెడ్డి లచ్చుము, పిన్నింటి శ్రీను,తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో రణస్థలం మండలం జడ్పీటీసీ టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షులు మహంతి పెద్దరామునాయుడు, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మహంతి చిన్నరామునాయుడు, రణస్థలం పంచాయతీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలో చేరికలు



**నరసన్నపేట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో వైసీపీలో చేరిన పట్టణానికి చెందినపట్ట కరెన్న,పట్ట లక్ష్మణ్ 10కుటుంబాలకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కూటమి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం, రా కదలి రా తెలుగుదేశం పిలుస్తుంది రా కదలి రా పిలుపు మేరకు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ ఉమ్మడి కూటమి అభ్యర్థి రమణమూర్తి తోనే సాధ్యం అని నమ్ముతు రమణతో మేము అనే నినాదంతో వైసీపీ పార్టీని వీడి టీడీపీ పార్టీలో చేరిన పట్ట కరెన్న , పట్ట లక్ష్మణ్ శ్యామలరావు , రమణ , గోవింద, నాగరాజు, శ్రీను మరియు 10కుటుంబాలవారు వీరిని తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టీ బాబు ,పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, జలుమూరు జడ్పీటీసి ప్రతినిధి మెండ రాంబాబు, సీనియర్ నాయకులు సాసుపల్లి కృష్ణ బాబు లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రోనాంకి కృష్ణం నాయుడు ,సీనియర్ నాయకులు బోయిన సతీష్ , షేక్ మదీనా , పట్ట జనార్దన్, తలభక్తుల గోవింద, గునుపూరు రామలక్ష్మి ముఖ్య నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# టీడీపీ నుండి వైసీపీలోకి 100 కుటుంబాలు

**- దాసన్నకు జై కొట్టి వైసీపీ కండువాలు వేసుకున్న టీడీపీ మద్దతుదారులు**
**- జగనన్న, దాసన్నలో గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టీకరణ**



**నరసన్నపేట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో టీడీపీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు.. కార్యకర్తలు క్యూ కడుతున్నారు. నిన్న... వెంకటాపురంలో... మొన్న పిన్నింటిపేటలో తెలుగు దేశం పార్టీని వీడి వైసీపీలో చేరుతున్నారు. ఇది పరిణామం టిడిపిని కలవర పెడుతుండగా... వైసీపీ కి మరింత బలం చేకూరుతుంది. ఆదివారం సారవకోట మండలంలోని జోనంకి పంచాయతీలో 20 కుటుంబాలు, కొమ్ము సరియాపల్లి పంచాయతీలో 60 కుటుంబాలు, వడ్డినవలసలో 20 కుటుంబాలు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ 100 కుటుంబాలు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరంతా జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పాలనకు మద్దతు పలుకుతూ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అలాగే దాసన్న పై వ్యక్తిగత అభిమానంతో పార్టీలో చేరుతున్నట్లు సుస్పష్టం చేశారు. అలాగే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా దాసన్నను మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కలిసిన వారిలో.. రగుతు నారాయణరావు, సూర్యనారాయణ, భానుమూర్తి, తిరుపతి రావు, తండేసు, డిల్లేశ్వరరావు, పోలాకి అప్పయ్య గుండు సింహాచలం కొల్లి సత్యం బొద్దల సింహాచలం సీతారాం బాబురావు పైలా గౌరేష్, వడ్డీని వలస గ్రామం నుండి యాదవ సామాజిక వర్గం అంత ఈగల అప్పన్న రమేష్ రాములు జాడ దాలయ్య వంటి కార్యకర్తలతో పాటు 100 కుటుంబాలు వైఎస్ఆర్సిపి గూటికి చేరాయి. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జలుమూరు ఎంపీపీ వాన గోపి, సారవకోట మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, మొజ్జాడ శ్యామలరావు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గురువిల్లి రమణి తదితరులు పాల్గొన్నారు. కాగా తొగిరి సర్పంచ్ చల్ల తాతయ్య మర్యాద పూర్వకంగా కలిసారు.

# ఎన్డీఏ కూటమి తోనే రాష్ట్రా అభివృద్ధి



**పలాస, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** టిడిపి జనసేన బిజెపి కూటమి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో ఆదివారం జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తల పై దాడులు చేయడం, కేసులు పెట్టారే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్ర ప్రజల కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి అండగా నిలిచి టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు ప్రకృతి వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ఎన్డీఏ కూటమి నాయ కులు అంతా ఒకే తాటి పైకి వచ్చి కలిసికట్టుగా పని చేస్తే మనదే విజయం తథ్యమన్నారు. గ్రామాల్లో ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ నాయకులు చేసిన అరాచకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళి ఓటు మాత్రం సైకిల్ గుర్తు పై ఓటు వేసే విధంగా చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా, ఎంపీ రాంమోహన్ నాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ససేవ్ పలాస సేఫ్ పలాస, ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు , జీడి రైతులకు గిట్టుబాటు ధర, జీడి కార్మికులకు ఈ .యస్. ఐ. ఆసుపత్రి , జీడి వ్యాపారస్తులకు కాష్యు బోర్డు ఏర్పాటు, డిఫెన్స్ అకాడమీ, సీమెన్స్ ప్రభుత్వ నైపుణ్య శిక్షణ కేంద్రం, జీడీ, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు ఆదాయవనరులుగా ఏర్పాటు చేయడంనా సంకల్పం అని తెలిపారు. కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, డాక్టర్ దానేటి శ్రీధర్, దువ్వాడ హేం బాబు చౌదరి, దువ్వాడ శ్రీకాంత్, వి దుర్గారావు, సంతోష్ పండా, అట్టాడ వాసు, కూన కృష్ణారావు, జనసేన నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అసత్య ప్రచారాలను నమ్మొద్దు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ గార మండలం రామచంద్రపురం పంచాయితీ జొన్నలపాడు గ్రామంలో అంబటి చక్రధర్, సాధు శ్రీరామ్, కుంచాల సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలన రాష్ట్రంలోగత అయిదేళ్లు కొనసాగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం లేకపోయినా తలసారి అప్పులు మాత్రం పెరిగిపోయాయన్నారు. నిత్యవసర సరు కులు, పెట్రోల్, గ్యాస్ ఇలా అన్ని ధరలు పెరిగి సామాన్యుడి బతుకు దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు మళ్ళీ ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం, ప్రజల భవిష్యత్తు బాగుపడుతుందని చెప్పారు. ఎన్డియే అధికారంలోకి వస్తే మోదీ, పవన్ కళ్యాణ్ సహకారంతో, సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే పథకాలను రద్దు చేస్తారని ఓటమి భ యంతో వైకాపా నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. రానున్న ఎన్నిక ల్లో కూటమి ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ల ను అత్యధిక మెజారిటీతో గెలిపించి నియోజక అభివృద్ధికి సహకరించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో గీతాంజలి స్కూల్ విద్యార్థికి 2వ స్థానం



**నరసన్నపేట, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో గీతాంజలి స్కూల్, నరసన్నపేట విద్యార్థికి 2వ స్థానం దక్కింది. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్ వారు హైదరాబాద్, కూకట్ పల్లిలో తే 28/04/2024 ది. (ఆదివారం) నాడు నిర్వహించిన జాతీయస్థాయి అబాకస్ పోటీలలో నరసన్నపేట కు చెందిన 5వ తరగతి విద్యార్థి పొట్నూరు జ్యోతిప్రకాష్ కు 2వ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్. శ్రీనివాసరావు , గౌరవ అధ్యక్షులు కె. వి. శివప్రసాద్ మాట్లాడుతూ పిల్లలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఇది మంచి ఫలితాలను అందిస్తుందని తెలియజేసారు. ప్రిన్సిపాల్ కె. కోటిబాబు మేనేజ్మెంట్ సభ్యులు డి. సత్యనారాయణ, ఎ. మల్లికార్జున శాస్త్రి మాట్లాడుతూ ఈ ఘనత ను సాధించడం ఎంతో ఆనందంగా ఉందని మరియు ఇటువంటి విభిన్నమైన కార్యక్రమాలు చేపట్టి పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తామని అన్నారు.

## వైసీపీని వీడి దేశంలోనికి చేరిన కలిగాం పొనుటూరు సర్పంచ్లు
### రెండు పంచాయితీల్లో భారీ ఎత్తున కుటుంబాలు చేరిక



**కొత్తూరు, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, పొనుటూరు సర్పంచ్ ఎద్దు చామంతి, ఉపసర్పంచ్ ఎద్దు సంతోష్ తమ అనుచరులతో కూటమి అభ్యర్థి, మామిడి గోవిందరావు సమక్షంలో వైసీపీ పార్టీ నుండి వీడి తెలుగుదేశం పార్టీలో ఆదివారం చేరారు, వీరిని పార్టీ కండువా వేసి కూటమి అభ్యర్థి గోవిందరావు సాదరం గా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కూటమి పై అభిమానించి పార్టీలో చేరినదుకు కృతజ్ఞ తెలుపుతూ గ్రామాభి వృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. రెండు పంచాయితీల్లో సుమారు ఐదు వందల కుటుంబాలు పార్టీ లో చేరారు. ఇంత పెద్దఎత్తున కుటుంబాలు పార్టీలో చేరడం ఇదే మొదట సారి కావడం గమనార్హం.లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు వైసీపీ లో కొనసాగుతున్న సమయంలో పొనుటూరు వైస్ సర్పంచ్ సంతోష్ ఎమ్మెల్యే అనుచరుని కొనసాగగా, కలిగాం సర్పంచ్ లోతుగెడ్డ వెంట ఉన్నారు. ఐతే తులసీవర ప్రసాదరావు దేశం లో చేరిన తర్వాత ఇద్దరు సర్పంచ్ లు వైసీపీ ని వీడి దేశంలో చేరారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ నేత తులసీ వర ప్రసాదరావు, దేశం సీనియర్ నేత ఆగతముడి బైరాగి నాయుడు ,వలురౌతు సుధాకరరావు, నూలు వీరబద్ర స్వామి, కోయిలాపు సంజీవరావు, అరుబోలు దశరద రావు,ఎద్దు దాసు నాయుడు, ఆగతముడి మాధవరావు, బలగ అప్పారావు, ఆనందరావు, మెలియాపుట్టి మాజీ యంపిపి బైరిసింగి లక్ష్మీనారాయణ, కూన అర్జునరావు, మాతల గాంధీ, ఆగతముడి అరుణ్ కుమార్, పెద్దిన అమర్నాద్ ,పడాల వెంకట కృష్ణ, ఆగతముడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దాసన్నకు తోడుగా వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ అలుపెరగని ప్రచారం
### దాసన్న గెలుపు కోసం మండుటెండ నీ లెక్క చేయకుండా ప్రచారంలో లదూసుకుపోతున్నారు మురళీకృష్ణ



**జలుమూరు, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గంలోని జలుమూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధర్మాన కుటుంబానికి వీర విధేయుడు.. వారి గెలుపు కోసం ఎండని సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారం లో దూకుడుగా వెళుతున్నారు, ఎలక్షన్ కోడ్ వెలువడిన వెంటనే తనకు మండలంలో ఉన్న పరిచయస్తులు చాలా ఎక్కువగానే ఉండటం వలన దానికి తగ్గట్టుగానే ధర్మాన కుటుంబం మురళీకృష్ణ కు వైస్ ఎంపీపీ పదవి కట్టబెట్టారు, మురళీకృష్ణ ప్రతిరోజు ఎలక్షన్ ప్రచారంలో దూకుడుగా దాసన్న గెలుపుకు వ్యూహం రచిస్తున్నాడు నరసన్నపేట నియోజకవర్గంలో మళ్లీ దాసన్న గెలవాలి .. ప్రతి పల్లి ప్రతి పంచాయతీ అభివృద్ధి జరగాలంటే మన దాస్ అన్నని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి .. మళ్లీ మన దాస్ అన్న మంత్రి అవ్వాలి అప్పుడే నరసన్నపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది నియోజకవర్గంలో ఓటు హక్కుఉన్న ప్రతి ఒక్కరూ దూర దృష్టితో ఆలోచించి దాసన్న కుటుంబానికి తోడుగా ఉండాలని ప్రతి ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో ప్రతి పంచాయతీలో తన మనసులో మాటని చెప్తున్నారు.. మరి వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ పడుతున్న కష్టానికి తగిన ప్రతిఫలం దక్కి మళ్లీ రాష్ట్రంలో మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడుతుందని.. మన కృష్ణ దాస్ అన్న మరల మంత్రిగా చూడాలని మురళీకృష్ణ ఆశ నెరవేరాలని కోరుకుందాం.

## మాతలలో ఎమ్మెల్యే తనయుడు ఇంటింట ప్రచారం
### కలమట రమేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగిన పలకరింపు



**కొత్తూరు, ఏప్రిల్ 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మాతలలో ఆదివారం పాతపట్నంఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓంశ్రీకృష్ణ ఇంటింట ప్రచారం చేపట్టారు.మా అమ్మకు మరోసారి శాసనసభ కు పంపించాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓం శ్రీ కృష్ణ ప్రచారానికి ప్రజలు నీరాజనం పలికారు. ప్రజల శ్రేయస్సు కోసం మేనిపేస్టో లో సంక్షేమపథకాలు రెట్టింపు చేశారని, దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని అన్నారు. బూటకపు హామీలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు వైసీపీ నేతలు గోగుల వరప్రసాదరావు, సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, గండివలస ఆనందరావు, తోట నందకుమార్, కలమట రమేష్,టంకాల రమణారావు బూర్లె శ్రీనివాసరావు, గారరాజుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పటిష్ట బందోబస్తు

### -రాష్ట్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా



అనకాపల్లి ఏప్రిల్ 28 , మేజర్ న్యూస్ : జిల్లాలో జరిగే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రాఅధికారులను ఆదేశించారు .ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం మాట్లాడుతూ చిన్న పొరపాటుకు ఏమాత్రం అజాగ్రత్తకు అవకాశం ఇవ్వకుండా ఉండాలన్నారు. ఈవీఎంల భద్రత రవాణా మొదలైనవన్నీ తప్పకుండా వీడియో తీయాలన్నారు. చేపట్టిన పనుల పరిశీలనతో పాటు తనిఖీలు కూడా చేసుకోవాలన్నారు. బూత్ స్థాయి నుండి పోలింగ్ నిర్వహణ ఓట్ల లెక్కింపు వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలన్నారు. ఎన్నికల ముగిసే వరకు లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు రోజు పోలింగ్ తర్వాత రోజు మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. ఈవీఎంల తరలింపు నుండి తిరిగి స్ట్రాంగ్ రూముకు వచ్చేవరకు పూర్తి వీడియో తీయాలన్నారు. పాత నేరస్తులను ముందుగానే అరెస్టు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా లోతైన నిఘా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా), ఎలక్ట్రానిక్ మీడియా లో వచ్చే వార్తలను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి మాట్లాడుతూ జిల్లా నైసర్గిక స్వరూపం రూట్ మ్యాప్ మండలాలు నియోజకవర్గాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గూర్చి జిల్లాలోని ఓటర్ల వివరాలను తెలిపారు. జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన బందోబస్తు వివరాలను, సీజ్ చేసిన సారా గంజాయి మత్తు పదార్థాలు, అక్రమ సొమ్ము వివరాలను తెలిపారు. అనంతరం రాష్ట్ర పరిశీలకు సంబంధించిన వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ,విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు దల్జిత్ సింగ్ మాంగట్, డాక్టర్ రాకేష్ కుమార్ కె, మోహన్ ఎం దహికర్, అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, డి ఆర్ ఓ బి దయానిధి, వివిధ ఎన్నికల కమిటీల నోడల్ అధికారులు జి వి లక్ష్మి, సత్యనారాయణ, కె వి ఎల్ ఎన్ కుమార్, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ కె.వి. మురళీకృష్ణ, దిశా డిఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి మరియు జిల్లా సిఐ లు, ఎస్.హెచ్.ఓలు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా వైసీపీ ప్రచారం



పరవాడ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ :మండలంలో పెందుర్తి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ గెలుపు కోసం మండలంలో అదీప్ రాజ్ తండ్రి సత్యనారాయణ స్థానిక వైసీపీ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ కు, ఎంపీ అభ్యర్థి ముత్యాల నాయుడు కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మండలంలో సుడిగాలి పర్యటనలో అదీప్ తండ్రి సత్యనారాయణ ,వైసీపీ సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పిటిసి పైలా సన్యాసిరాజు ,పలువురు మండల స్థాయి వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు.

## రాజకీయాలకు అతీతంగా గందవరం గ్రామ పైడితల్లిమ్మ అమ్మవారి ఉత్సవాలు





పద్మనాభం, ఏప్రిల్28, మేజర్ న్యూస్: మండలంలో గందవరం గ్రామంలో కొలువు దీరిన పైడితల్లిమ్మ అమ్మవారి ఉత్సవాలను ఈ నెల 29 నుండి రాజకీయాలకు అతీతంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ జి.వి.వి.కె మురళీరాజు చెప్పారు. ఈ ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లును ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. అయితే 29 న సాయంత్రం తొలేళ్ల ఉత్సవంలో బాగంగా గొర్రపోతు ఉత్సవం, అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు నెలివాడ స్వామినాయుడు చెప్పారు. అలాగే 30 వతేదీన రాత్రి నుండి అనుపోత్సవమలో బాగంగా శూలాల ఉత్సవం, పండగ సందర్భంగా భవానీ మాలలు ధరించిన భవానీ భక్తులు అగ్నిగుండం తొక్కడం ,సాముగరిడీలు ,నిర్వహిస్తారని ఆయన అన్నారు. అనంతరం అమ్మవారిని పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయానికి వేలాది మంది భక్తులు తీసుకెళ్లి అనుపోత్సవం నిర్వహిస్తారని చెప్పారు. గ్రామ ప్రజలు,నాయకులు ఐకమత్యంతో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవానికి పోలీసుల అనుమతి కూడా పొందినట్లు సర్పంచ్ చెప్పారు.

## సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు మేలు



నర్సీపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి అన్నారు. మున్సిపాలిటీలోని 8వ వార్డులో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతో కలిసి ఆదివారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు తెలుగుదేశం ఇంచార్జ్ నీటికొండ గోవింద ఆధ్వర్యంలో ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అయ్యన్నపాత్రుడును మరలా గెలిపించాలని ఆమె ప్రచారంలో అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన పథకాలు అన్ని వర్గాలకు మేలు చేస్తాయన్నారు. నర్సీపట్నంలో ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయని, ముఖ్యంగా మునిసిపాలిటీ పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఇంటింటి కొళాయి పేరుతో ఉన్న రోడ్లను తవ్వి వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యంగా నర్సీపట్నంలోని మున్సిపాలిటీ సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. వైసిపి అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, వార్డు నాయకులు శెట్టి శ్రీను, పరవాడ నాయుడు, పరవాడ ఈశ్వరరావు, పరవాడ హర్ష, సీనియర్ నాయకులు ఒమ్మి నర్సింగ రావు, ఒమ్మి నూకరాజు, పొలమర శెట్టి సత్తిబాబు, ఆళ్ల జగ్గారావు, జనసేన పట్టణ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, మారిశెట్టి రాజా, శివ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

### పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్

మర్రిపాలెం, మేజర్ న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. చంద్రబాబును నమ్ముకుంటే నట్టేట నావలా ఉంటుందనీ ఆరోపించారు. జీవీఎంసీ 56 వ వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీను, క్లస్టర్ అధ్యక్షులు సర్వసిద్ధి సాయి లత, క్లస్టర్ ఇంచార్జ్ పల్లా ఎర్ని కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం వార్డులో భారీగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. కంచరపాలెం , గొల్లకంచరపాలెం, మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ కు అడుగడుగున పూలమాలలతో , హారుతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఎటు చూసినా వైసిపి జెండాలు ఆనంద్, జగన్ కటౌట్లు దర్శనమిచ్చాయి. జై ఆనంద్ అన్న ,జై జగనన్న అంటూ యువత వైసీపీ నినాదాలతో ర్యాలీ దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గం 56 వ వార్డు ప్రజలు ఒక్కసారి తనకి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినట్లయితే ఐదేళ్లపాటు సేవలు అందిస్తానని, ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. చంద్రబాబు మాటలకు మోసపోవద్దని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ను ,విశాఖ వైసిపి



ఎంపీ అభ్యర్థి బోత్స ఝాన్సీ లక్ష్మి ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని రోడ్ షోలో ఆనంద్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డ్ కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో గిరిజనులకు మేలు చేకూర్చే విధంగా ఉంది

### పాడేరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి. ఎం విశ్వేశ్వరరాజు

పాడేరు, ఏప్రిల్ 28,మేజర్ న్యూస్:రాష్ట్ర ముఖయమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి నేడు విడుదల చేసిన 2024 ఎన్నిక మేనిపెస్టో రాష్ట్ర ప్రజలకు ఉపయోగ కరంగా ఉందని, 2019ఎన్నికల్లో ప్రకటించిన దాని కంటే ఈ ఎన్నికల్లో ప్రకటించినది సామాన్య జనులకు చాలా ఉపయోగ పడే విధంగా ఉందని పాడేరు నియోజక వర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం విశ్వేశ్వరరాజు అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆదివారం సాయంత్రం పాడేరు లో తానపార్టీ ప్రచార కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతు... ఈ మేనిఫెస్టో ముఖ్యంగా గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజనులకు, పేదరికంతో అలమటిస్తున్న కుటుంబలకు చాల లాబా సాటిగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఒక్కపుడు గిరిజనులు వైద్యం పొందడానికి అనేక కష్టాలు పడే వారని. ఇప్పుడున్న మా ప్రభుత్వం, మా ప్రియతమా నేత జగన్ మోహన్ రెడ్డి ముఖ్యంత్రి అయ్యేక గిరిజనులకు అందుబాటులో పాడేరులో గతంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూ అప్ గ్రేడ్ చేస్తు జిల్లా స్థాయి ఆసుపత్రి చేస్తు విశాఖ కె జి హెచ్ కు వైద్య చికిత్స కోసం వెళ్ళకుండానే ఇక్కడే మెరుగైన వైద్య చికిత్సలు పొందుతూనా విధంగా పూర్తి స్థాయి చర్యలు తీసుకోన్నారని ఈ ప్రాంత ప్రజలు జగన్ మోహన్ రెడ్డి కి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేసారు. అదే కాకుండా వైద్య కళాశాల ఏర్పాటు చేశారని, అలాగే ప్రతి పేద కుటుంబన్ని గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా వాలింటర్ వ్యవస్థ తీసుకొచ్చి లబ్ధిదారుని ఇంటికే నేరుగా వెళ్లి ఇచ్చే బృహతర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుచోన్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది మన రాష్ట్ర ముఖ్యమంత్రికె ఆ ఘనత దక్కుతుందని. అన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగా వకాశాలు కల్పించారని, సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చి 1.30 వేల మందికి పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ సమస్య లేకుండా చేశారని, ఇలా చెప్పుకొంటూపోతే ఇంక అనేక అంశాలు ఉన్నాయనీ అన్నారు. కావున గిరిజన ప్రాంతానికి చెందిన నాకు ఎమ్మెల్యే గా ఈ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి చట్ట సభల్లో పంపితే మీకు అందుబాటులో ఉండి మన ప్రాంతానికి చెందిన సమస్యలు పరిష్కరిస్తానని పత్రిక మొకంగా తెలియ జేస్తూన్నానని అన్నారు. కావున ఆస్వార్దిస్తారని కోరుచున్నానాని అన్నారు.

## వైసీపీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం : ఎస్సీ నేతలు



ఆరిలోవ, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ :జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఎం వి వి సత్యనారాయణ, బొత్స ఝాన్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని విశాఖ తూర్పు ఆరిలోవ ప్రాంతానికి చెందిన వైయస్సార్సీపి ఎస్సీ విభాగం స్టేట్ జనరల్ సెక్రెటరీ గూడపాటి విక్టర్, ఎస్సీ విభాగం జోనల్ ఇంచార్జ్ అల్లంపల్లి రాజబాబు అన్నారు. ఆదివారం ఆరిలోవలో గల ఓ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గూడపాటి విక్టర్, అల్లంపల్లి రాజబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ఎస్సీలకు మేలు చేశారన్నారు . అప్పట్లో ఇందిరా గాంధీ చేసిన సేవలు, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి సేవలు మరువలేమని అన్నారు. కరోనా కష్టకాలంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల కు ముఖ్యమంత్రి అండగా ఉన్నారని పేర్కొన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణ బాబు గెలిచి విశాఖ తూర్పు ప్రజలకు ముఖం చాటేసారని , ఇప్పుడు ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు మాయ మాటలు చెబుతూ ఓట్ల కోసం అడుక్కుంటున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లోఎమ్మెల్యేగా ఎం వి వి సత్యనారాయణ ను ఎంపీగా బొత్స ఝాన్సీ ని మా ఎస్సీ కులస్తుల అందరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు బోని శివరామకృష్ణ, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి వీర్రాజు, ఎస్సీ సెల్ నాయకులు మువ్వల శ్రీను, కాకర గోవింద్, వంకర బాబురావు, నంది కోల అర్జున్ రావు, తోటడ్ డేవిడ్, లింగాల వెంకట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన గుండె వ్యాధికి అపోలో ఆధునిక చికిత్స

ఆరిలోవ, ఏప్రిల్ 28 ( మేజర్ న్యూస్ )ప్రాణాపాస్థితిని కలిగించే అరుదైన గుండె వాల్వు లీకేజ్ వ్యాధి బాధపడుతున్న 55 ఏళ్ల పురుషునకుఆరిలోవ అపోలో ఆసుపత్రి హృద్రోగ వైద్యుల బృందంత్రీ డిస్క్ అంబ్రెల్లా పరికరం సహాయంతో కవాటాన్ని సరి చేశారు. ఈ సందర్భంగాఆరిలోవ అపోలో ఆసుపత్రిలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ పాణిగ్రాహి మాట్లాడారు. హార్ట్ ఫెయిల్యూర్, ఎనీమియా రోగంతో వచ్చిన ఈ రోగికి ముందుగా ఓపెన్ హార్ట్ సర్జరీ జరిపామని తెలిపారు. అయితే సర్జరీ అనంతరం త్రీడీ ఎకో, సిటి పరీక్షలు జరపగా గుండెలో మెడియల్ సైట్లో అలాగే యాంటీరో లాటరల్ సైట్లోకవాటాలు లీక్ అయినట్లు గుర్తించామన్నారు.అత్యంత ప్రమాదకరమైన లీకులను శస్త్ర చికిత్స లేకుండా విజయవంతంగా మూయగలిగామనితెలిపారు. సమావేశంలో అపోలో వైద్యులు డాక్టర్ బారువ,



డాక్టర్ శశాంక్, డాక్టర్ చక్రధర్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సునీల్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ బాలకృష్ణ, సి ఓ ఓ రామచంద్ర, కార్పొరేట్ రిలేషన్స్ డీజీఎం విజయ సారథి తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి టీడీపీలోకి భారీగా వలసలు

### తర్లువాడ, 2వ వార్డు, 5వ వార్డుల నుంచి పెద్దఎత్తున చేరికలు

### కండువాలు కప్పి పార్టీలోకి -ఆహ్వానించిన గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** భీమిలి నియోజకవర్గంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు జోరు కొనసాగుతోంది. భీమిలిలోని తర్లువాడ, జి.వి.ఎం.సి. పరిధిలోని 2వ వార్డు, 5వ వార్డు నుంచి 500 మంది ఆదివారం టిడిపి కండువాలు కప్పుకున్నారు. భీమిలి నియోజకవర్గం ఆనందపురం వైసీపీ సీనియర్ నాయకుడు, ప్రజారాజ్యం పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మజ్జి రమేష్ నాయుడును ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పసుపు కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. రమేష్ నాయుడితో పాటు తర్లువాడ సచివాలయం కన్వీనర్లు బాలి ఏడుకొండల వెంకట అప్పలనాయుడు, కోరాడ రాంబాబు, పంచాయతీ వార్డు సభ్యులు కోరాడ సూరిబాబు, బాలి రమణమ్మ, బాలి నారాయణమ్మ, మజ్జి శ్రీను, మాజీ ఉప సర్పంచ్ లు బాలి వెంకటరాజు, కోరాడ అప్పలనాయుడు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ లెంక అప్పలనాయుడు, ప్రైమరీ స్కూల్ చైర్మన్ బాలి త్రినాథ్, హైస్కూల్ చైర్మన్ బాలి రమణమ్మ, మజ్జివలస యువజన నేత బంటుబిల్లి రమణ సహా 200 మంది వైసీపీ కార్యకర్తలకు కండువాలు వేసి టిడిపిలోకి స్వాగతం పలికారు.

**2వ వార్డు నుంచి మాజీ సైనికోద్యోగులు చేరిక**

జి.వి.ఎం.సి. 2 వ వార్డు నుంచి 50 మంది మాజీ సైనికోద్యోగులు తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరారు. వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి ఆధ్వర్యంలో మాజీ సైనికోద్యోగులు సీహెచ్. గురుమూర్తిరెడ్డి, సీహెచ్. అప్పారావు, కె.సూర్యనారాయణ, కె.శ్రీనివాస్, జి.శంకర్రావు, ఎస్.చిట్టిబాబు, సీహెచ్.అప్పలరెడ్డి, వై.రాము, వై.సోమిరెడ్డి, ఎస్.సి.రెడ్డి, కె.నాగేశ్వరరావు, సీహెచ్.వెంకట్రావు, శీరం వెంకట్రావు, సీహెచ్.గోవిందరెడ్డి, బుల్లిబాబు, వెంకట రమణ, బుజ్జి, రామారావు, రామకృష్ణ, రాంబాబు, సూరిబాబు, యు.శ్రీనివాస్ తదితరులు పసుపు కండువాలు కప్పుకున్నారు. గ్రంధాలయం వీధి, తగరపువలస ప్రాంతాల నుంచి మరో 100 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు.

**5వ వార్డు నుంచి గృహసారథులు**

జీవీఎంసీ 5వ వార్డులోని 75, 77 సచివాలయల గృహ సారథులు అలుగోజు రాజు, డి.సుశీలతో పాటు శారద నగర్, పరదేశిపాలెం, సాయిరాం కాలనీ, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల నుండి వైసిపి నాయకులు శెట్టి ప్రవీణ్, వెంకటరమణ,శ్రీను, నాగభూషణం, అనిల్, రాంబాబు, ధనుంజయ, రాజేష్, సతీష్ తదితరులు కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వార్డు అధ్యక్షుడు నాగోతి వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఈగల రవికుమార్, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు వాండ్రాసి అప్పలరాజు, బోయి వెంకటరమణ, భీమిలి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు నమ్మి శ్రీను, భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, యువత అధ్యక్షుడు కొండపు రాజు, టిడిపి మహిళ నాయకురాలు మిత్తాన రవణమ్మ, బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రంగారావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టపడే ప్రతీ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో గద్దె దించడం ఖాయమన్నారు. అస్తవ్యస్తమైన పరిపాలనను గాడిలో పెట్టే సత్తా ఒక్క చంద్రబాబు నాయుడికి మాత్రమే ఉందని తెలిపారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా టిడిపి మ్యానిఫెస్టో రూపొందించినట్టు చెప్పారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



ఆరిలోవ, ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ )పదవ తరగతి 1988వ బ్యాచ్ ఏ యూ హై స్కూల్ ఏ యు క్యాంపస్ విశాఖపట్నంలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులంతా ముడసర్లవ పార్క్ లో ఆదివారం సమావేశం అయ్యారు.కుటుంబ సభ్యులతో వచ్చిన వీరంతా రోజంతా ఉత్సాహంగా గడిపారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వీరంతా ఒకటిగా కలిసి వారి గురువులను సత్కరించుకున్నారు. కుటుంబ సభ్యులతో పరిచయాలయ్యాక ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. అందరూ కలిసి మధ్యాహ్నం భోజనం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వై శ్రీనివాసరావుఎంవి గంగాధర%శీ%, ఏ.వి రామకృష్ణ, పి. చంద్రశేఖర రావు, ఎన్ జోగారావు, కే. నరసింహారావు సిహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రావికమతంలో సీఎం రమేష్ కుటుంబ సభ్యులు ప్రచారం



**రావికమతం ఏప్రిల్ 28 మెజర్ న్యూస్ :** అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కుటుంబ సభ్యులు ఆదివారం రావికమతం లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ పారిశ్రామికవేత్తగానే కాక, కేంద్ర ప్రభుత్వం, లో నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతోనూ పరిచయాలు ఉన్నాయని వెన్నెల, ఉష, మాధవీ గ్రామస్తులకు వివరించారు. ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి అవుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నుంచి గెంజి మోదీనాయుడు, గెంజి సూర్యనారాయణ, జనసేన నుంచి గెంజి శ్రీను, రామసూరి, బిజెపి నుంచి గల్లా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో మహిళా శంఖారావం



అనకాపల్లి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని శాసనసభ స్థానాలకు పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థుల తరపున ఆదివారం కసింకోట మండలం తాళ్ళపాలెంలో మహిళా శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. విజయంలో వారి పాత్రను తక్కువ అంచనా వేయలేమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు, ప్రవేశపెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ సతీమణి శ్రీదేవి, అనకాపల్లి అసెంబ్లీ జనసేన ఉమ్మడి అభ్యర్థి కొనతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్, బుద్ధ నాగ జగదీష్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి టీడీపీ ఇన్-చార్జి మార్పు సందడి




పరవాడ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:- పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి నీ ,అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి రమేష్ ని పెందుర్తి లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆదివారం కలిసిన పెందుర్తి ఆర్టిఎస్ ఇంచార్జ్ బైలపూడి హరిగోపాల , ఐ టి డి పి ఇంచార్జ్ శ్రీరామ్ సూర్య.పరవాడ మండల ఐటీడీపీ ఇంచార్జ్ కారుకొండ నరేష్,సబ్బవరం ఐ టి డి పి ఇంచార్జ్ . శివ బలిరెడ్డి.పెందుర్తి మండల ఐ టి డి పి ఇంచార్జ్ జంగాళపాలెం చలపతి.94 వ వార్డు ఐ టి డి పి ఇంచార్జ్ యశస్వి, గ్రామాల ఐ టి డి పి ఇన్చార్జులు చీపురుపల్లి ఛాంపియన్ కొమ్మోజు రాజా బాబు, రావాడ ఛాంపియన్ మొల్లి బాలాజీ.మరియు పెందుర్తి నియోజకవర్గం ఐ టి డి పి ఛాంపియన్స్ పాల్గొన్నారు.

## వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేల తరపున ఎన్నికల ప్రచారం



**మాడుగుల, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** మాడుగుల నియోజకవర్గం వైసిపి అభ్యర్థి ఈర్లె అనురాధ, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు గెలుపు కోసం మాడుగులలో వైసీపీ నాయకులు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సంక్షేమం అభివృద్ధి కోసం మళ్లీ వైసీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పెదబాబు, సర్పంచ్ యడ్ల కళావతి, వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షులు పెరుమాళ్ళ వెంకట్రావు, ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు తదితరులు పాల్గొన్నారు.